జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దినపత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 23-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 463 పేజీలు: 4 వెల : రూ.7

## రిమ్స్‌లో ..
# ఉద్యోగాల జాతర

- -41 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్
- -అక్టోబరు 1లోగా దరఖాస్తు చేసుకోండి
- - నిరుద్యోగులకు సువర్ణావకాశం




**శ్రీకాకుళం, సెప్టెంబరు22( వార్త):** జిల్లా నిరుద్యోగులకు శుభవార్త. శ్రీకాకుళం రాజీవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్), గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)లో ఖాళీగా ఉన్న 41 పోస్టులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. ఈ మేరకు వైద్య విద్యా శాఖ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ విడుదలైంది.

### ఎన్ని ఖాళీలు?

**గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, శ్రీకాకుళం-4 పోస్టులు ..**
అటెండర్, బుక్ బేరర్, ల్యాబ్ అటెండెంట్, అసిస్టెంట్ లైబ్రేరియన్)

**గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్-37 పోస్టులు..**
ఈసీజీ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, కార్పెంటర్, నర్సింగ్ ఆర్డర్లీ, థియేటర్ అసిస్టెంట్, డ్రైవర్, ఆఫీస్ అటెండెంట్, డ్రెసర్, స్ట్రెచర్ బేరర్, వెహికిల్ క్లీనర్ తదితర విభాగాల్లో)

### వేతనం

నెలకు రూ.15,000 నుంచి రూ.27,000 వరకు పోస్టుల వారీగా చెల్లించనున్నారు.

### అర్హతలు..

కనీసం 10వ తరగతి విద్యార్హత నుంచి డిప్లొమా, డిగ్రీ అర్హతలతో కూడిన కోర్సులు. (ఉద్యోగాన్ని బట్టి వేర్వేరు అర్హతలు).

**వయో పరిమితి:** కనీసం 18 ఏళ్లు- గరిష్ఠం 42 ఏళ్లు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 ఏళ్ల వయో సడ లింపు. వికలాంగులకు 10 ఏళ్ల రాయితీ వర్తిస్తుంది.

**ఫీజు:** సాధారణ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.300. ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు రూ.100.

### షెడ్యూల్ ప్రక్రియ ఇలా ..

**దరఖాస్తుల అందుబాటు:** ఈ నెల 23 (ఉదయం 10.30 గంటల నుంచి వెబ్‌సైట్ https://srikakulam.ap.gov.in ద్వారా

**దరఖాస్తుల సమర్పణ గడువు:** అక్టోబరు 1 సాయంత్రం 5 గంటలలోగా

**మెరిట్ జాబితా విడుదల:** అక్టోబరు 9

**ఫిర్యాదుల స్వీకరణ:** అక్టోబరు 10 - 11


**తుది జాబితా :** అక్టోబరు 15

**సర్టిఫికెట్ ధ్రువీకరణ, నియామక ఉత్తర్వుల జారీ:** అక్టోబర్ 17

ఈ నియామక ప్రక్రియ మొత్తం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలోని జిల్లా సెలక్షన్ కమిటీ పర్యవేక్ష ణలో జరగనుంది. "చివరి నిమిషం వరకూ వేచి చూడకుండా వీలైనంత తొందరగా దరఖాస్తులు సమర్పించాలని, సమర్పణ తర్వాత అంగీకార రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని అధికా రులు సూచించారు. దళారుల మాటలు నమ్మవద్దని, ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు.

# కొలువుదీరిన కనకదుర్గ

-తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు



**మందస, సెప్టెంబరు 22(వార్త):** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పూజలు హిందువులు జరుపుతారు. శరన్నవరాత్రులుగా కనకదుర్గకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు నిర్వహిస్తారు. ఇప్పటికే విజయదశమి పునష్కరించుకుని, భక్తులు భవానీ మాల దీక్షాధారణ చేశారు. సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాఘనంగా ప్రారంభమయ్యాయి. మందస పట్టణం, హరిపురం, అంబుగాం గ్రామాల్లో దుర్గాదేవి మంటపాలను అందంగా తయారు చేసి, విగ్రహాలను ప్రతిష్టించారు. దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందసలోని శ్రీవాసుదేవుని ఆలయంలో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన చేశారు. సంప్రదాయ రీతిలో ఉభయదారులు పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి పూజల్లో భాగంగా శ్రీవాసుదేవ పెరుమాళుని దివ్యాలంకృతుని చేశారు. భక్తులు స్వామిని దర్శించుకోగా.. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# కొత్తమ్మతల్లి ఉత్సవాలకు సర్వం సిద్ధం

- -భక్తుల దర్శనానికి పక్కా ఏర్పాట్లు
- -పరిశీలించిన కలెక్టర్ స్వప్నిల్
- -అధికారులకు పలు సూచనలు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 22(వార్త):** కొత్తమ్మ తల్లి శతాబ్ద ఉత్సవాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకొనే విధంగా అవసరమైన పక్కా ఏర్పాట్లు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. సోమవారం కోటబొమ్మాళిలోని వంశధార హైస్కూల్ మైదానంలో భక్తులు, పర్యాటకులకు కొత్త అనుభూతిని కల్పించేవిధంగా ఉత్సవాల్లో తొలిసారి ఆకర్షణగా నిలిచే హెలికాప్టర్ రైడ్ హెలీప్యాడ్‌ను ఆయన పరిశీలించారు. పరిసర ప్రాంతాలను తిరిగి అధికారులకు సూచనలు చేశారు. వంశధార హైస్కూల్లో ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్ టికెట్ల కౌంటర్‌ను పరిశీలించారు. పరిసరాలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం నిర్వహణ జరిగేలా చర్యలు తీసు కోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హెలికాప్టర్ రైడ్‌కు వచ్చే పర్యాటకులు కూర్చునేందుకు వీలుగా పెండాల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. హెలీప్యాడ్ వద్ద ఫైర్ సేఫ్టీ, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల వాహనాల పార్కింగ్, తాగునీటి సదుపాయం, రాకపోకలకు ఇబ్బంది లేకుండా తీసుకోవాలని సూచించారు. అనంతరం భక్తుల క్యూలైన్లలో తిరిగి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులు తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిష్టగా తీసుకుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు సుధాకర్, ఆర్అండ్‌బీ ఎస్ఈ సత్యనారాయణ, నెహ్రూ యువ కేంద్ర సహాయ సంచాలకులు వెంకట్ ఉజ్వల్, జిల్లా పంచాయతీ అధికారి భారతీ సౌజన్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్న కేశవరావు, ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, తహసీల్దార్ ఆర్. అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, డీఎస్పీ లక్ష్మణరావు, రూరల్ సీఐ శ్రీనివాసరావు, కొత్తమ్మతల్లి ఆలయ ఈవో రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట విధ్వంసమా?

- -నేలమట్టమైన సమాధుల సంగతేంటి
- -మొక్కలు పీకడం..నాటడమేంటి
- -తోటి క్రైస్తవుల మనోభావాలు దెబ్బతీశారు
- -విధ్వంసకులపై చర్యలు తీసుకోవాలి
- -కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసిన పాస్టర్లు

**జాతీయ వార్తకు స్పందన**

**శ్రీకాకుళం, సెప్టెంబరు22( వార్త):** శ్రీకాకుళం క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్లో సమాధులను నేలమట్టం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం పట్టణ బరియల్ గ్రౌండ్ కమిటీ సభ్యులు పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం వారు డగ్లస్ క్యాంపస్‌లో విలేఖరులతో మాట్లాడారు. కొత్త బ్రిడ్జి సమీపాన సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ గోడకు ఆనుకుని ఉన్న క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్లో సమాధులను నేలమట్టం చేసి శుభ్రత పేరిట విధ్వంసం చేయడం తోటి క్రైస్తవుల మనోభావాలను దెబ్బ తీయడమేనని ఆరోపించారు. నేలమట్టం చేసిన సమాధులపై మొక్కలు నాటడం వింత చర్యగా ఉందని ఆగ్రహించారు. 150 సమాధులను జేసీబీ పెట్టి ధ్వంసం చేయడం క్రైస్తవ సోదరులు మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. ఇది సరైన చర్య కాదని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీని ఫిర్యాదు చేసినటు& తెలిపారు. ధ్వంసం చేయించిన పాస్టర్లు చల్లా కరుణాకర్, మోహనరావు, అధికారి జాకబ్, మోషే, డి.బి.డి.బి కుమార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏదైనా సమస్య ఉంటే కూర్చుని తేల్చుకోవాలని హితవు పలికారు. సమావేశంలో బరియల్ గ్రౌండ్ ప్రెసిడెంట్ మండ ఎలీషా, సెక్రటరీ నవీన్, పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కె.డానియల్, సెక్రటరీ, కె.ప్రేమ్ కుమార్, బ్రదర్ ఒంపూరు రమేష్, వివిధ సంఘాల పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# కనీస వేతనాల చెల్లింపులో విఫలం

**రూ.48,162లు కార్మికులకు జమ**


**శ్రీకాకుళం, సెప్టెంబరు 22 (వార్త):** ఉప కార్మిక కమిషనర్ కె.దినేష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం కార్యాలయం పరిధిలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రకారం సోమవారం నాలుగు దుకాణాలు, సంస్థలపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఏడుగురు కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం తక్కువ వేతనాలు చెల్లించినట్లు తేలింది. దీంతో సంబంధిత యజమానుల నుండి తేడా మొత్తంగా రూ.48,162/- (నలభై ఎనిమిది వేల ఒక వంద అరవై రెండు రూపాయలు) డీడీ రూపంలో కార్మికులకు చెల్లింపులు జరిపించారు.

ఈ సందర్భంగా ఉప కార్మిక కమిషనర్ మాట్లాడుతూ, కార్మికులకు తగిన వేతనాలు చెల్లించడం యజమానుల బాధ్యత అని, ఎటువంటి నిర్లక్ష్యం సహించబడదని హెచ్చరించారు.

# సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రపంచ రికార్డు

## -గంటలో 1.92 లక్షల విత్తన బంతుల తయారీ

**శ్రీకాకుళం, సెప్టెంబరు22(వార్త):** శ్రీకాకుళం నగరంలో గల సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు అద్భుతం చేశారు.. ఒక గంటలో 1.92 లక్షల విత్తన బంతులు తయారుచేసి వరల్డ్ రికార్డ్ యూనియన్







ధృవీకరణ పొందారు.. "పచ్చని చెట్లు- ప్రగతి మెట్లు, విసరే విత్తనం ఎదిగే వనం" అనే నినాదంతో శ్రీకాకుళం సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు విశేష రికార్డు సృష్టించారు. సెయింట్ జోసెఫ్ అన్నెసీ సంస్థ 375వ వార్షికోత్సవం సందర్భంగా, గురువారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు, పాఠశాల 1400 మంది విద్యార్థులు కలసి 1,92,782 విత్తన బంతులు తయారు చేశారు. ఒక్కొక్కడు సగటున 137.63 విత్తన బంతులు తయారు చేయడం విశేషం. ఈ కార్యక్రమాన్ని వరల్డ్ రికార్డ్ యూనియన్ ప్రతినిధులు ఆన్లైన్ ద్వారా పర్యవేక్షించి, రికార్డును ధృవీకరించారు. అనంతరం ప్రొవిన్సియల్ సిస్టర్ రోజ్ క్కు అవార్డు సర్టిఫికెట్లు మిస్ షరీఫా మరియు మిస్టర్ హనీఫా అందజేశారు. విద్యార్థులు తయారుచేసిన విత్తన బంతులను ర్యాలీగా వెళ్లి పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లా అటవీ శాఖ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ రాజేశ్వరి, కరస్పాండెంట్ సిస్టర్ జోసెఫిన్ మేరీ, సిస్టర్ స్వర్ణ జేవియర్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## వంశధార జలాల సాధనకు ఐక్య పోరాటం

**మందస, సెప్టెంబరు 22(వార్త):** వంశధార జలాలు సాధనకు ఐక్య పోరాటం అవసరమని వంశధార సాగునీరు సాధన కమిటీ నాయకులు అన్నారు. మందస మండలంలోని కొత్తపల్లి, ముకుందపురం, బాలాజీపురం, గోవిందపురం, వెంకటవరదరాజపురం రైతులతో కలిసి మాట్లాడారు. వంశధార జలాలు ఈ ప్రాంతానికి రావాలంటే రైతులంతా ఐక్యంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పంచాయతీ తీర్మానం, పోస్ట్ కార్డు ఉద్యమం, గ్రామ కమిటీలు నిర్మాణం చేయాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మార్పు మన్మధరావు, నల్ల హడ్డి, కొర్ల హేమారావుచౌదరి, దుంపల వైకుంఠరావు, కొవ్వూరు దశరథి, ఎ.సుధాకర్, నర్సింగ్ నాథ్ సాబ్ తో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రులు

**కోటబొమ్మాళి, సెప్టెంబరు 22(వార్త):** కోటబొమ్మాళిలో కళింగవైశ్య సంఘం అద్వర్యంలో సోమవారం నుండి దుర్గనవరాత్రుల పూజా మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్దలతో ప్రారంభమయ్యాయి. ఈ తొమ్మిది రోజులు పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తులందరికి అమ్మవారు దర్శిన భాగ్యం కలుగుతుంది. అలాగే ప్రత్యేక పూజలు స్థానిక పురోహితులచే నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాధాలు స్వీకరించాలని సంఘం సభ్యులు కోరాడ ప్రసాద్ గుప్త, సకలాభక్తుల గణపతి, అనిల్, లాడి చిన్నబాబు, అందవరపు వినీత్‌కుమార్, తంగుడు మణికంఠలు కోరారు.

## శైలపుత్రిగా స్వేచ్ఛావతి



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు22(వార్త):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం లో శైలపుత్రి గా భక్తులకు దర్శనమిచ్చారు. తొలిరోజు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ ఏడాది దశ రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు.విశేష పూజలు అభిషేకాలు మర్దన హారతులు నిర్వహించారు.

## చెవిటమ్మ తల్లి పూజల్లో కూర్మినాయుడు

**సారవకోట, సెప్టెంబరు 22 (వార్త):** కుమ్మరిగుంటలో వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ చెవిటమ్మ తల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి నవరాత్రులు భాగంగా కుమ్మరిగుంట గ్రామ కమిటీ సభ్యులు, ఆర్ఎన్ యూత్ ఆధ్వర్యంలో..మండల పరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు చెవిటమ్మ తల్లి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు తీసుకోని కుమ్మరిగుంట గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్నాల. లక్ష్మీనారాయణ నాయుడు, వైస్ ఎంపీపీ శోభనపురం. మురళిధర్, ముదిలి. జగదీష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుఇట్రాజుల. వెంకటరమణ, బోర. గౌరీనాయుడు, పల్లి. తేజేశ్వరావు, మొయ్యి. ఢిల్లేశ్వరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువత పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి



**మందస, సెప్టెంబరు 22(వార్త):** ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంతంలోని మహిళలకు, నిరక్షరాస్యులకు పల్లె పల్లెలో అర్థం అయ్యేటట్టు వివరించాల్సిన బాధ్యత ను గ్రామ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది కలసికట్టుగా వెళ్లి అవగాహన కల్పించాలని వెలుగు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య కోశాధికారి బాలక విజయశ్రీ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు, రైతులకు అర్హత కలిగిన అన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రణాళికలు తయారు చేసి అమలు చేస్తున్నట్లు వివరించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అవసరమైన పనిముట్లు సమకూర్చుకోవడానికి అవసరమైన రుణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలలో ఆసక్తి ఉన్న ఎంటర్ ప్రయినర్ లను గుర్తించి, వారికి అవసరమైన శిక్షణతో పాటు పరపతి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నట్లు వివరించారు. షేడ్ నెట్, కోరమేనా చేపల పెంపకం, సీ వీడు, కోళ్ల పెంపకం, మునగ తోటల సాగు తదితర అంశాలను ప్రత్యేకంగా గ్రామాల్లో వివరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వీఓఏలు, క్లస్టర్ కోఆర్డినేటర్ లు , లీగల్ కోఆర్డినేటర్ తారకమోహన్, అకౌంటెంట్లు కళ్యాణి, కృష్ణకుమారి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# థర్మల్ పవర్ ప్లాంట్ వద్దు..పర్యావరణం ముద్దు

**సరుబుజ్జిలి, సెప్టెంబరు 22(వార్త):** పలు ప్రజా సంఘాలులన్నితన్నలు ఆముదాలవలస నియోజకవర్గ ప్రజల కోసం పలు ప్రజాసంఘాలు ఈరోజు బహిరంగ సభ నిర్వహించారు. గిరిజనులు %ం% రైతుల కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధపడతామని, థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణాలను అడ్డుకొని తీరుతామని పలు ప్రజా సంఘాలు తెలియజేస్తూ మా ప్రాణాలు ఇస్తే థర్మల్ ప్లాంట్ ఆపుతారంటే నా ప్రాణాలు ఇవ్వడానికైనా రెడీ అనే అన్నారు. అలాగే పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఆముదాలవలస నియోజకవర్గంలో సరుబుజ్జిలి మండలంలో గల అద్దూరిపేట గ్రామం లో ఏపీ జెన్కో థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మించడంతో వేల గిరిజన ఆదివాసీల కుటుంబాలు జీవన మనుగడ కోల్పోతాయని , గుండె శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ,వాటిని వ్యతిరేకిస్తూ పలు ప్రజాసంఘాలు అండగా ఉంటుందని అన్నారు. ప్రజలకు ఉపాధినిచ్చే ఒక కర్మ గారం ఏర్పాటుకు కృషి చేస్తే అందరం సాకరిస్తామని తెలియ జేస్తూ ఆలాగే రాజకీయ భేషజాలకు పోకుండా



ఆదివాసి గిరిజన సంక్షేమానికి కృషి చేయవలసిన అభివృద్ధి లేకుండా ప్రభుత్వమే వారి నాశనాన్ని కోరుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోమానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయకర్త వి ఎస్ కృష్ణ ప్రగతి చేయాలా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదివాసి సంక్షేమ హర్షిత్ వాబయోగిసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ సిపిఎం కార్యదర్శి డి గోవిందరావుపౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పతిరి దానేష్ కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు బహుజన కళామండల రాష్ట్ర అధ్యక్షులు ఉదయ భాస్కర్అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకల మాధవరావు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు మద్దిల రామారావు ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి బైధీలాపురం సింహాచలం మరియు చుట్టుపక్కల గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్

**సరుబుజ్జిలి, సెప్టెంబరు 22(వార్త):** సరుబుజ్జిలి మండలం చిగురు వలస పంచాయతీ లో ఉన్న స్కూల్ లో మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదపడు తుందని డాక్టర్ సాహితీ ప్రియదర్శిని అన్నారు. హాస్పి టల్ సోమవారం జరిగిన సమావేశంలో కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి మండలం లో కేంద్రాల్లో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, అక్టోబరు 2 వరకు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తారని చెప్పారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారు లను ఆదేశించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాహితీ ప్రియదర్శిని వైద్య సిబ్బంది డి. మోహన రావు, సూపర్వైజర్ మోహనరావు మీనా రుక్మిణి, అనూష ఈశ్వరమ్మ, పార్వతి,హెల్త్ అసిస్టెంట్లు సింహాచలం, భాస్కరరావు, చిగురు వలస పంచాయతీ టిడిపి నాయకులు సినియర్ వైద్యులు కొర్ను సూర్యనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షులు బసవ ఉమా మహేశ్వర రావు ఉంగటి రాజు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## విద్యార్థులకు ఫుడ్ ప్రాసెసింగ్ శిక్షణ



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు22 (వార్త):** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులు సమగ్ర శిక్ష అభియాన్ ఆదేశాల మేరకు వృత్తి విద్య లో భాగమైన ఫుడ్ ప్రాసెసింగ్ లో ఇంటర్నషిప్ ప్రోగ్రాం ను సోమవారం నుండి ప్రార%శీ%భించారు.10 రోజులు పాటు దసరా సెలవులు లో హాయ్ బేకరీ,హెరిటేజ్ మిల్క్,తరిణి స్వీట్ స్టాల్ లోప్రాక్టికల్ గా శిక్షణ ఇచ్చారు. అక్కడ మెలుకువ లు నేర్చుకొని ఒకేషనల్ విద్య లో ఇంకా ముందుకు రాణిస్తామని విద్యార్థులు ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ ప్రశాంత్ సాహు, కో ఆప్షన్ సభ్యులు గౌరీ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.



## 15కిలోల గంజాయితో యువకుడి అరెస్టు

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 22 (వార్త):** తమిళనాడు విల్లుపురం కి చెందిన అజయ్ అనే యువకుడు ని 15.080 కిలోల గంజాయి తరలిస్తుండగా ఇన్ చార్జ్ టౌన్ ఎస్ ఐ రవివర్మ అరెస్ట్ చేసినట్లు సిఐ ఎం.చిన్నంనాయుడు తెలిపారు.విగ్నేశ్వర్ అలియాస్ విక్కీ అనే వ్యక్తి తో పరిచయం పెంచుకొని ఒడిశా కి చెందిన ధీరజ్ అలియాస్ దౌడ్ ధీర అనే వ్యక్తి ద్వారా గంజాయి కొని 5వేల రూపాయలు కిరాయి కి బేరం ఆడి విక్కీ తో రైల్వే స్టేషన్ కి చేరుకున్నారు. విక్కీ టికెట్ కోసం వెళ్లగా బ్యాగ్ లో గంజాయి తో అజయ్ పట్టుబడినట్లు చెప్పారు. మరో నిందితుడు కోసం గాలిస్తున్నామని అన్నారు .సోంపేట కోర్టు లో హాజరు పరచినట్లు చెప్పారు.

## కాళీమాత లో నవరాత్రి వేడుకలు



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 22 (వార్త):** డబ్బూరి వీధిలో గల దక్షిణ కాళీమాత లో దసరా నవరాత్రి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాళీమాత ఆలయంలో విశిష్ట పూజలు, అర్చన, అభిషేకాలు, తెన్నేటి తేజేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. మొదటిరోజు శైలపుత్రి అవతారంలో దర్శనమిస్తున్న కాళీమాతను దర్శించుకున్నారు. కాళీమాత ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్నారు.

## ఆటో బోల్తా పడి గాయపడిన మహిళ మృతి



**నరసన్నపేట, సెప్టెంబరు 22 (వార్త):** దేశవానిపేట వద్ద బుధవారం ఆటో బోల్తా పడి గాయపడ్డ కాళ్ల జ్యోతి (37) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం ఆమె మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణలకు అద్భుత వేదిక

### -'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్'

**ఎచ్చెర్ల, సెప్టెంబరు 22 (వార్త):** విద్యార్థులు తమ అద్భుతమైన సృజనాత్మకత, ఆవిష్కరణలతో వాస్తవ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను కనుగొని దేశ ప్రయోజనానికి కృషి చేయాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఇందుకోసం 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆర్జీయూకేటీ-శ్రీకాకుళం వేదికగా జరిగిన "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ %-% 2025"లో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమ నిపుణులతో కలిసి పనిచేసే అవకాశాన్ని అందిస్తుందని, తద్వారా వారి సాంకేతిక నైపుణ్యాలు గణనీయంగా మెరుగుపడతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్న విద్యా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. "డబుల్ ఇంజిన్ సర్కార్" లక్ష్యాలైన "వికసిత్ భారత్ - 2047", "స్వర్ణాంధ్ర %-% 2047" సాధనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్జీయూకేటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, పీఆర్ఓ మామిడి షణ్ముఖతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, చౌదరి బాబ్జి, గాలి వెంకటరెడ్డి, నూకరాజు, తోటపాలెం అబ్బు, శ్రీరామ్, నాయుడు, కోటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



## వీరఘట్టంలో ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు

### -వెలసిన శ్రీ కోటదుర్గమ్మ తల్లి

### - వైభవంగా నిర్వహణ

**వీరఘట్టం, సెప్టెంబరు 22(వార్త):** వీరఘట్టంలో వెలసిన శ్రీ కోట దుర్గమ్మ తల్లి ఆలయంలో ప్రముఖ యజ్ఞ కర్త ఎస్.వి. ఎల్.ఎన్ శర్మ యాజి ఆధ్వర్యంలో ఈనెల 22 వతేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దసరా ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం నుండి అత్యంత వైభవంగా దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి రెండేళ్ల క్రితం నూతనంగా కోటి రూపాయలు వ్యయముతో దుర్గమ్మ ఆలయాన్ని ఎంతో సుందరంగా యాజి ఆధ్వర్యంలో పుణః నిర్మాణం చేసారు .ఆలయంలో ఏకశిలా యుత మకర తోరణ సింహ వాహన పీఠ స్థిత దుర్గాభవాని విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్టించారు .జిల్లాకే ఎంతో తలమానికంగా తీర్చిదిద్దన ఈ ఆలయాన్ని చూసేందుకు భక్తులు తండోపుతండాలుగా వస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం, భక్తుల పాలిట కల్పవల్లి శ్రీ కోట దుర్గమ్మ తల్లిని శరన్నవరాత్రి రోజుల్లో దర్శించుకుంటే ఎంతో శుభ సూచకమని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

'ప్రతిరోజు కుంకుమ పూజలు' ఈనెల 22 తేదీ నుండి 11వ తేదీ వరకు అక్టోబర్ మూడవ తేదీ వరకు ఉదయం 6 నుండి 11 గంటల వరకు బాలికలు, కన్యలు ,యువతలు, ముత్తైదవులచే సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించేందుకు యాజి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు .అంతేకాకుండా భక్తులు భక్తి భావాలతో దర్శించుకునేందుకు వీలుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన క్యూలైన్లను ఏర్పాటు చేశారు. అలాగే ఆలయము నుండి మెయిన్ రోడ్డు వరకు రంగురంగుల విద్యుత్ అలంకరణలతో ఎంతగానో చూడముచ్చటగా ముస్తాబు చేశారు. అక్టోబర్ 2 తేదీన విజయదశమి సందర్భంగా భక్తులు కోటదుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు .అదే రోజు సాయంత్రం అమ్మవారు ఉత్సవ విగ్రహాన్ని తిరువీధి నిర్వహిస్తారు .అలాగే దసరా నవరాత్రుల్లో భాగంగా శర్మ యాజి



ఆధ్వర్యంలో వందలాదిమంది భక్తులు భవాని మాలలు ధరించారు . ఆలయ ప్రాంగణమంతా భక్తి భావాలతో మారు మోగుతుంది

## అభివృద్ధి పనులపై తప్పుడు ఆరోపణలు




**సరుబుజ్జిలి, సెప్టెంబరు 22(వార్త):** ఆమదాలవలస లో నియోజకవర్గం అభివృద్ధి చేయాలన్నా, నిరుద్యోగం నిర్మూలన చేయాలన్నా అది పారిశ్రామికికరణ ద్వారా మాత్రమే సాధ్యమౌతుందని, ప్రస్తుత పరిస్థితులలో భారీ పరిశ్రమలు రవాలంటే విద్యుత్ సౌకర్యం ప్రధాన సమస్యని, సూపర్ క్రిటికల్ థెర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణమే అవసరం అనే ఉద్దేశ్యంతో ఎస్.కే.టీ.పి.పి. నిర్మిస్తుంటే తప్పుడు ప్రచారం చేయటం తగదని, నిరుద్యోగంతో వలస పొతున్న యువతికి ఆధారాన్ని కల్పించేందుకు స్థానిక ఎమ్. ఎల్. ఏ. కూనా రవికుమార్ తీసుకున్న సహసోపేత నిర్ణయానికి యావత్ నియోజకవర్గం హర్షం వ్యక్తం చేస్తుంటే. కేవలం రాజకీయ లబ్ధికోసం తప్పుడు రాజకీయాలు చేయటం చింతాడ రవికుమార్ కు తగదని ఆమదాలవలస ఏ. ఎమ్. సి. డైరెక్టర్ ప్రతినిధి యండ రామారావు అన్నారు. చింతాడ రవికుమార్ ఏదో థెర్మల్ ప్లాంట్ నిర్వహణ పై పి.హెచ్.డి. చేసినట్లు అవగాహన లేని మాటలు మాట్లాడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ నీ స్థాయిని మరిచి రాష్ట్ర ముఖ్యమంత్రిని, స్థానిక శాసనసభ్యులు కూన రవికుమార్ గారిని వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని రామారావు తెలిపారు. డి.పి.ఆర్. జరుగుతుందని నీవే మాట్లాడుతున్నావ్. అసలు పవర్ ప్లాంట్ అనేది ఎక్కడ ఏర్పాటు చేస్తారో మీకు తెలుసా....? ప్రదేశమే నిర్ణయం జరగకపోతే నీవెందుకు గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కు ఏ వ్యక్తి అయినా ప్రభుత్వ భూమిని లీజుకు అడిగే హక్కు ఉంటుంది. అసలు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ అంటే నీకు ఏమి తెలుసు...? చెప్పండి చింతాడ రవికుమార్ గారు నేను పెద్ద విద్యావంతులను అని చెప్పుకుంటూ తిరుగుతున్నావు కదా....! నీకు నువ్వు చెప్పుకోవడం కాదు మన విద్యాబుద్ధులు మన నడవడిబట్టి మనం చేసే పనులు బట్టి ప్రజలు తెలుసుకోవాలి. 100 కోట్లు వస్తే షుగర్ ఫ్యాక్టరీ తెరువచ్చు అంటున్నావు, ఈ విషయం గత ఐదు సంవత్సరాలు మీకు గుర్తు రాలేదా..? ఏమైనా గాడేదలు కాసారా అని అడుగుతున్నాను అన్నారు. తోలుత మండల తెలుగు యువత అధ్యక్షులు దవల సింహాచలం మాట్లాడుతూ ఈ రోజు నియోజకవర్గ అభివృద్ధి కోసం నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువత కోసం అహర్రాత్రులు కష్టపడి తనకు మించిన భారాన్ని తన తలపై పెట్టుకుని పనిచేస్తున్న నియోజకవర్గ శాసనసభ్యుల కోసం మీరు, మీ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తుంటే చూస్తూ... నిరుద్యోగ యువత కళ్ళలోంచి రక్తం చిందుస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలు, మా నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక వలసలు పోతుంటే మీ కుళ్ళ రాజకీయాలుకు ప్రశ్నించే వారు ఉండరనే మీ ఆలోచనా ద్వారాణి యువతకు స్పష్టంగా అర్ధమైందని సింహాచలం అన్నారు పవర్ ప్లాంట్ నిర్మాణానికి నియోజకవర్గం యువత సాధారంగా ఆహ్వానిస్తుందని అన్నారు. అనంతరం జిల్లా కమిటీ టీడీపీ నాయుకులు కొర్ను సూర్యనారాయణ మాట్లాడుతూ అత్తులూరు రవికాంత్ తను ఆక్రమించుకున్న ఆస్తులు కాపాడుకోవటం కోసం కళ్ళబోల్లి కబుర్లు చెప్తే జనాలు నమ్మరని అన్నారు. నీ స్వీయ లాభం కోసం అభివృద్ధినీ అడ్డుకోవటం నాయుకుని లక్షణం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కమిటీ సభ్యులు కూన సంజీవ్, నియోజకవర్గం కమిటీ సభ్యులు కూటికుప్పల కోటేశ్వరరావు, సరుబుజ్జిలి గ్రామ కమిటీ అధ్యక్షులు కోమానాపెల్లి రవికుమార్, టీడీపీ మండల ఎస్. సెల్ అధ్యక్షులు ఇల్లాకల ప్రభాకర్, పలువురు టీడీపీ నాయుకులు పాల్గున్నారు.

## దేశాభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యం



**జి.సిగడాం, సెప్టెంబరు 22(వార్త):** బీజేపీ జాతీయ కమిటీ పిలుపు మేరుకు ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్) చొరతో సూచనల మేరకు సోమవారం జి.సిగడాం మండలంలోని నిద్దాం, ఆధ్వానం పేట,చెట్టు పొదిలాం,దేవర వలస గ్రామాల్లో బీజేపీ మండల పార్టీ అద్యక్షులు పైల విష్ణుమూర్తి ఆద్యర్వంలో 5 రోజు 'సేవా పక్షోత్సవాలు నిర్వంచారు. నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి గ్రామాల్లో బైక్ ర్యాలీ చేపట్టారు. ఆయా గ్రామాల్లో రిటైర్డ్ విశ్రాంతి ఉద్యోగులకు సన్మానం నిర్వహించి వారు గ్రామాల్లో అందించిన సేవలను ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ వారసత్వంగా కాకుండా, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పదవులు అందించే ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆర్థికంగా ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి నాలుగో స్థానానికి తీసుకొచ్చారని పేర్కొన్నారు.

గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తుండటంతో బీజేపీ ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిద్దాని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో నియోజకర్గ కో కన్వీనర్ సంపత్ రావు నాగేశ్వరావు, మండల సీనియర్ నాయకులు బురాడ వెంకటరమణ, జిల్లా కార్యదర్శి వర్జపర్తి రఘురాం, భూపతి నర్సింగరావు, సర్పంచ్ ప్రతినిధి ముద్దాడ గౌరీశ్వరరావు,బోట్ల బాస్కరావు, మీసాల రామకృష్ణ, వెన్ని జనార్ధనరావు, అపన్న, త్రినాథరావు, డి.రామకృష్ణ, త్రినాథ, ఎస్.శంకరావు,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కొత్తమ్మ జాతరలో హెలికాప్టర్ రైడ్



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 22 (వార్త):** కొత్తమ్మ తల్లి జాతర హెలికాప్టర్ రైడ్‌కు భక్తులు, పర్యాటకులు విశేషంగా స్పందిస్తున్నారు. ఇప్పటివరకు 92 టికెట్లు అమ్ముడవగా, రేపటి హెలికాప్టర్ రైడ్ కోసం ఇంకా 158 టికెట్లు అందు బాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వాతావరణ పరిస్థితులను బట్టి హెలికాప్టర్ రైడ్లు అందుబాటులో ఉండను న్నాయి. ఒక్కో టికెట్ ధర రూ.2,000గా నిర్ణయించగా, రోజుకు గరిష్టంగా 240 మందికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు. టికెట్ లభ్యత, ఇతర వివరాలు తెలుసుకోవాలనుకునే వారు 7995552192 నంబరుకు సంప్ర దించాలని నిర్వాహకులు సూచించారు. ఈ అరుదైన అవకాశాన్ని భక్తులు, పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# కొత్తమ్మతల్లి ఉత్సవాలకు పటిష్ట పోలీసు బందోబస్తు

### - సీసీ, డ్రోన్ కెమెరాలతో

### పటిష్ట నిఘా వ్యవస్థ

### -ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 22 (వార్త):** కొత్తమ్మతల్లి అమ్మవారి ఉత్సవాలకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి తెలిపారు. నేటి నుండి మూడు రోజులు పాటు జరిగే కొత్తమ్మతల్లి అమ్మవారి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు కావున క్యూ లైన్ నిర్వహణ, భక్తుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసింది అని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి వెల్లడించారు.మూడు రోజులపాటు జరిగే కొత్తమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు బందోబస్తు విధులు నిర్వర్తించడానికి వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందికి సోమవారం సాయంత్రం కోటబొమ్మాళిలో జిల్లా ఎస్పీ విధి విధానాలు పై పై దిశ నిర్దేశాలు చేశారు. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు ఎంతో విశిష్టత ఉందని,అమ్మవారు దర్శనం నిమిత్తం, జిల్లా,రాష్ట్రంలో పలు జిల్లాల తోపాటు, పక్క ఒడిషా రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని ప్రతి అధికారి,సిబ్బందికి కేటాయించిన విధులు నిబద్ధత,అప్రమత్తుతో నిర్వర్తించాలన్నారు.క్యూ లైన్ నిర్వహణ సక్రమంగా చేసి, భక్తులు తో మర్యాద పూర్వకంగా మాట్లాడి దర్శనానికి అవకాశం కల్పించాలని,సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత గా దర్శనం చేయించాలన్నారు.ముఖ్యంగా ట్రాఫిక్ విధుల్లో పాల్గొన్న సిబ్బంది ట్రాఫిక్ రద్దీ లేకుండా, భక్తులు వాహనాలు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకునేలా చూడాలన్నారు. శోభాయాత్ర,గ్రామీణ క్రీడలు,ఎగ్జిబిషన్, హెలికాప్టర్ టూరిజం,సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణలో అప్రమత్తంగా విధులు నిర్వహించి,జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బందోబస్తులో నిర్దేశించిన ప్రదేశంలో విధులు నిర్వహించడంతో పాటు రిలీవర్ వచ్చే వరకు పాయింటు వదలి వెళ్ళకూడదని తెలిపారు.సెకార్డ్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.కామాండ్ కంట్రోల్ నుండి సి.సి.కెమెరాల, డ్రోన్ కెమెరాలు ద్వారా పర్యవేకించడం జరుగుతుంది.కావున అప్రమత్తంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలన్నారు. అమ్మవారి ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగేందుకు అన్ని శాఖల సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ పేర్కొన్నారు. టెక్కలి డిఎస్పి లక్ష్మణరావు ఆధ్వర్యంలో అదనంగా మరో ఇద్దరు డీఎస్పీలు,సిఐలు,ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, క్రైమ్ టీమ్ పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీసులు బృందాలతో సుమారు 800 మంది పోలీసు సిబ్బందితో ముందెన్నడూ లేనంతగా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. అంతే కాకుండా సీసీ కెమెరాలు, లైవ్ డ్రోన్లు, ఎల్ఈడి తెరలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జాతర ముఖ్య ప్రాంతాలలో నిఘా కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు.పోలీస్ ఔట్ పోస్ట్, మెడికల్ సిబ్బంది, అంబులెన్స్,అగ్నిమాపక శకటాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అమ్మవారి ఉత్సవాలలో ప్రజలు భక్తులు రద్దీ దృశ్య,శాంతి భద్రతల పట్ల సహకరించి, పోలీసులు ఇచ్చే సూచనలను పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తున్నారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీసులకు తెలియజేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు డి లక్ష్మణరావు,సి.హెచ్ వివేకానంద, సీఐకే శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై సత్యనారాయణ, పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ శిబిరం విజయవంతం

**సంతబొమ్మాళి, సెప్టెంబరు 22 (వార్త):** మండలంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిలు డాక్టర్ పరిమళ, డాక్టర్ నందిని ఆయుర్వేద వైద్యశాల ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నౌపడ పంచాయితీ సీతనగర గ్రామంలో సోమవారం మహిళలు, పురుషులకు మొత్తం 130 మంది కి బిపి, షుగర్, క్యాన్సర్, టిబి ఆరోగ్య పరీక్షలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు , కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు స్థాయి , వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత గురించి ఆరోగ్య విద్య అందించి వైద్య చికిత్సలు చేశారు. గర్భిణీలు, అధిక రక్తపోటు, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్, ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్, , క్షయ స్క్రీనింగ్ జ్వర కేసులు, కంటి పరీక్షలు తో పాటు వివిధ వ్యాధి పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారిణి లు డాక్టర్ పరిమళ, డాక్టర్ నందిని మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేయడం వలన వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించడం వల్ల చికిత్స చేయడం సులభతరం అవుతుందని, గర్భిణీ స్త్రీలు ప్రసూతి పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రసవ సమయంలో , ప్రసవానంతరం ఎలాంటి దుష్పరిణామాలు లేకుండా తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని ఆమె తెలిపారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం మహిళల పాలిట ఆరోగ్య సంజీవిని లాంటిదని ఆమె అన్నారు.మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ శిబిరాలు అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తామనిఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే 23వ తేదీన భావనపాడు లో, 24వ తేదీన నౌపడ పరిధిలో ఈ శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తమ్మతల్లి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 22 (వార్త):** దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శ్రీ కొత్తమ్మ తల్లి ఆలయ నూతన ధర్మకర్తల మండలి కమిటీ సోమవారం ఆలయ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేసింది. రాష్ట్ర ధార్మిక పరిషత్ కమిషనర్ నుంచి అధికారికంగా ఉత్తర్వులు జారీ కావడంతో, ఆలయ కమిటీ ఛైర్మన్‌గా కె. గోవిందరావు, మరియు సభ్యులుగా ఎస్. గణపతి రావు, కె.అప్పలరాజు, ఎం. వెంకట్రావు, పి. ఇందు వదన, పి. కౌసల్య, ఎ. యశోద, సిహెచ్. శోభారాణి తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, మరియు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరి ప్రసాద్ హాజరై, అందరి సమష్టి కృషితో ఆలయాన్ని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగాది శేషగిరిరావు, మాజీ రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బోయిన రమేష్, ఆలయ ఈవో వి. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## స్వచ్ఛఆంధ్ర-స్వర్ణ ఆంధ్రాకు బాలిగాం అంగన్‌వాడీ కేంద్రం ఎంపిక



**మందస, సెప్టెంబరు 22(వార్త):** బాలిగాం అంగన్ వాడీ కేంద్రం.. ఓ మంచి అంగన్ వాడీ కేంద్రంగా గుర్తింపు పొందింది. పరిసరాల పరిశుభ్రతతో పాటు కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో అంగన్ వాడీ వర్కర్ అనసూయ విజయం సాధించారు. దీంతో ఈ కేంద్రం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రాకు ఎంపికాబడింది. మందస ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల బాలిగాం పంచాయతీ బాలిగాం అంగన్వాడీ కేంద్రం ఎంపిక కావడంతో ఈ కేంద్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర కోపరేషన్ నుండి పి.చిరంజీవి(టీం లీడర్), అధికారులు తనిఖీ చేశారు. కేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు జిల్లా నోడల్ అధికారి మణి, సూపర్ వైజర్ లు సీహెచ్ రామలక్ష్మి, జె.లక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్త అనసూయ, ఎంఎస్కే లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో అలసత్వం తగదు : కలెక్టర్

### -గ్రీవెన్స్‌లో 85 అర్జీల స్వీకరణ



**శ్రీకాకుళం, సెప్టెంబరు 22 (వార్త):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందిన వినతుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులు స్పష్టంచేశారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి అసలు పనికిరాదని హెచ్చరించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ శ్రీధర్ రాజా, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ లతో కలిసి ప్రజల వినతులను స్వీకరించారు. తరువాత సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం చేయాలని సూచించారు.

ఈ వేదికలో రెవెన్యూ, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్), ఎపి ఈపీడిసియల్, పంచాయతీ రాజ్, సమగ్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, మున్సిపల్ కార్పొరేషన్, సమగ్ర శిక్ష, వైద్య ఆరోగ్యం, హౌసింగ్, ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ తదితర విభాగాలకు సంబంధించిన మొత్తం 85 అర్జీలు స్వీకరించారు. ఇక శుభ్రత పరంగా మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో పరిశీలనలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్థాయిలో మూడు ప్రదేశాలను ఎంపిక చేసి అక్టోబర్ 2న స్వచ్ఛ అవార్డ్స్ (మొదటి, ద్వితీయ, తృతీయ) అందజేయనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్‌పై మళ్లీ వ్యాపారాలు

**నరసన్నపేట, సెప్టెంబరు 22 (వార్త):** నరసన్నపేట మండల పరిధిలోని జాతీయ రహదారి ఫ్లై ఓవర్ల కింద సాగిస్తున్న వ్యాపార కార్యకలాపాలపై జాతీయ రహదారి భద్రత విభాగం ఆధ్వర్యంలో అధికారులు చర్యలు చేపట్టి ఫ్లైఓవర్ కింద వ్యాపారాలు నిర్వహిస్తున్నవారు ఖాళీ చేయాలని ఆదేశిస్తూ తొలగింపు కార్యక్రమాన్ని గత నెల రోజుల క్రితం నిర్వహించారు. దాంతో ఫ్లైఓవర్లు కింద భాగాన ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఉండింది. గత కొద్ది రోజులుగా ఖాళీగా ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిల కింద మళ్లీ వ్యాపార కార్యకలాపాలు మొదలవుతున్నాయి. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు మొదటికొస్తాయని, అధికారులు, పోలీసులు పరిశీలించి చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546